క్లుప్తంగా

బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష



నిజామాబాద్‌నాగారం: బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష అని అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా తెలిపారు. జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం-సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను నిర్వహించడానికి కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి డివిజన్ నుంచి 4వేల మంది కార్యకర్తలు తరలిరావలన్నారు. మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'బార్' నామినేషన్లు




ఖలీల్‌వాడి: నిజామాబాద్ బార్ అసోసియేషన్‌లో నామినేషన్ల ఘట్టం శనివారం ముగిసిందని ఎన్నికల అధికారులు వెంకట రమణ గౌడ్,శైలేశ్ దేశముఖ్ తెలిపారు. నామినేషన్‌ల పరిశీలన, ఉపసంహరణ, అనంతరం ఏయే పదవులకు ఎవరెవరు పోటీ చేస్తున్నారనేది ప్రకటిస్తామని వారు తెలిపారు. పోటీ అనివార్యం అయితే 29న ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.

జాతీయస్థాయి టోర్నీకి ఎంపిక



నిజామాబాద్‌స్పోర్ట్స్: గోవా రాష్ట్రంలో నేటి నుంచి జరగనున్న ఆల్ ఇండియా మాస్టర్స్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీకి జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, నవీపేట్ సర్పంచ్ అసోళ్ళ(ఏటీఎస్) శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా శనివారం జెడ్పీ కార్యాలయంలో శ్రీనివాస్‌ను జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు అభినందించారు.

గోడ ప్రతుల ఆవిష్కరణ



ఖలీల్‌వాడి: సీపీఎం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం 24 నుంచి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రల పోస్టర్లను సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు ఆవిష్కరించారు. యాత్రలో ప్రజలు, పార్టీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, సబ్బని లత, గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు నూరి, విగ్నేష్, మహేష్, ఆసిఫ్ పాల్గొన్నారు.

ఆర్థిక అసమానతలు తగ్గించాలి

ఖలీల్‌వాడి: దేశంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని, ఆర్థిక అసమానతలు తగ్గించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ డిమాండ్ చేశారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో శనివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా 9వ మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగంను నాశనం చేస్తూ, నాలుగు లేబర్ కోడ్ బిల్లులను తీసుకువచ్చి అసంఘటితం కాకుండా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. నాయకులు భూమయ్య, భూమన్న, దాసు, సూర్య శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు చెల్లించాలి



నిజామాబాద్ సిటీ: మాధవనగర్ సొసైటీలో తీసుకున్న పంట రుణాలపై రైతులు వడ్డీ చెల్లించి రుణాలు రెన్యూవల్స్ చేసుకునే అవకాశం ఉందని సొసైటీ చైర్మన్ దాసరి నాగేశ్వర్‌రావు తెలిపారు. మాధవనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాసభ శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటీ సీఈవో వంశీకృష్ణ మాట్లాడుతూ.. సంఘం ఆరు నెలల జమా, ఖర్చులను చదివి వినిపించగా.. సంఘం సభ్యులు ఆమోదించారు. కార్పొరేటర్ వీరమాచినేని ప్రమోద్‌కుమార్, రైతు సమన్వయ అధ్యక్షుడు ముమ్మనేని వెంకటేశ్వరరావు, సంఘ డైరెక్టర్లు, సంఘం సభ్యులు, సిబ్బంది ఉన్నారు.

'మల్లన్న'పై చర్యలు తీసుకోండి

ఖలీల్‌వాడి: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న ఆలియాస్ చింతపండు నవీన్‌పై చర్యలు తీసుకోవాలని సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు శనివారం ఏసీపీ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రవికాంత్ తదితరులు ఉన్నారు.

నగరంలో మురికి కూపం

- 43వ డివిజన్‌లో అధ్వానంగా డ్రెయినేజీలు
- పట్టించుకోని అధికారులు



మురికికాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం



ఇందిరప్రియదర్శిని కాలనీలో డ్రెయినేజీలు నిర్మించకపోవడంతో ఇళ్ల ముందు పెరిగిన పొదలు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నగరంలోని 43వ డివిజన్ పరిధిలోని తారక్‌రామ్‌నగర్, ఇందిర ప్రియదర్శిని కాలనీలు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఆయా కాలనీల్లో డ్రెయినేజీలు సరిగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా.. ఈ ప్రాంతంలో డ్రెయినేజీ వ్యవస్థ ఏ మాత్రం మెరుగుపడలేదు. బీటీ రోడ్లున్నా డ్రెయినేజీ కాలువలు నిర్మాణం జరగలేదు. దీంతో అస్తవ్యస్తంగా ఉన్న మురికి కూపం మధ్య ప్రజలు నివాసం ఉంటున్నారు. గడప దాటితే చాలు దుర్భరంగా మారిన మురికి కాలువలే చూడాల్సి వస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇంట్లో నుంచి బయటకు రావాలన్నా, బయటి నుంచి ఇంట్లోకి వెళ్లాలన్నా ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీని దాటుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా, పిల్లలు కాలువను దాటే క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు.

43వ డివిజన్ ప్రొఫైల్...	
కుటుంబాల సంఖ్య	1532
మొత్తం జనాభా	7109
పురుషులు	3454
మహిళలు	3655
పురుష ఓటర్లు	2713
మహిళా ఓటర్లు	2871

భరించలేని దుర్వాసన..

ముందర కాలనీలో కొంత మట్టుకే సీసీ డ్రెయినేజీ కాలువను నిర్మించిన మున్సిపల్ అధికారులు, చివరి కాలనీ ప్రాంతాన్ని వదిలేశారు. తద్వారా చెత్తాచెదారంతో కాలువ నిండిపోయి మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. దీంతో భరించలేని దుర్వాసనతో పాటుగా దోమల బెడద కూడా తీవ్రంగా ఉందని కాలనీప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు, స్థానిక కార్పొరేటర్ డ్రెయినేజీ సమస్యను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో సీసీ డ్రెయినేజీ కాలువలు నిర్మించకపోవడంతో దాదాపు 65కు పైగా కుటుంబాలు మురికి కూపం నడుమ ఇబ్బందులు పడుతూ నివాసం ఉంటున్నాయి. ఇప్పటికైనా నగర పాలకవర్గం, అధికారులు స్పందించి కాలనీల్లో నెలకొన్న డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు..



మా కాలనీలో ఏళ్లుగా మురికి కాలువ మధ్య నివాసం ఉంటున్నాం. సీసీ డ్రెయినేజీ నిర్మించాలని అధికారులకు కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలోనైతే ఇళ్లలోకి మురికి నీరు వస్తోంది.

–సయ్యద్, స్థానికుడు

అటెన్షన్ ప్లీజ్..

బురదమయంగా మట్టిరోడ్లు



సిరికొండ: మండల కేంద్రంలోని ఎనిమిదో వార్డులో చిరుజల్లులకే రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షానికి కాలనీలోని మట్టిరోడ్లు బురదమయంగా మారాయి. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీపీ పాలకవర్గం స్పందించి కాలనీల్లో మట్టిరోడ్ల స్థానంలో సీసీ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: మఖ్దుం, పంచాయతీ కార్యదర్శి

ఫోన్ నంబర్ : 7013067412

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సుభాష్‌నగర్: మున్సిపల్ కార్పొరేషన్‌లో మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా, త్వరగా చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఖైజర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఆయన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఖైజర్ మాట్లాడుతూ.. రుణాల కోసం 6వేల మంది దరఖాస్తు చేసుకోగా, జనవరిలో ఇంటర్వ్యూలు పూర్తయ్యాయన్నారు. రెండు నెలలు గడిచినా లబ్ధిదారుల ఎంపిక జాబితా విడుదల చేయలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మేయర్, డిప్యూటీ మేయర్ తమ అనుచరులకు లోలోపల ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా వెంటనే అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ నేతలు సర్దార్ నరేందర్ సింగ్, రబ్బానీ, షకీల్ ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి



సర్టిఫికెట్లను అందజేస్తున్న డీఆర్డీవో

డిచ్‌పల్లి: ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని డీఆర్డీవో చందర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ ఈటీఐ)లో ఐకేపీ సీఏలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జీవితంలో పొదుపును పాటించి ఆర్థికంగా ఎదగాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో అందరికీ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు, టూల్ కిట్స్‌ను అందజేశారు. సంస్థ సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛోత్సవం పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మేయర్ నీతూకిరణ్

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛోత్సవం 2023 పోస్టర్లను మేయర్ నీతూకిరణ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛోత్సవం 2023 క్యాంపెయిన్లో మహిళలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 30 వరకు జరిగే స్వచ్ఛోత్సవం భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్యం ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టిన మహిళలకు ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డులతో సత్కరిస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం ఏప్రిల్ 5వరకు మహిళా సంఘాలు, చిన్నతరహా మహిళ ఎంటర్‌ప్రైజెస్, స్టార్టప్స్, ఎన్జీవోస్ నుంచి పురపాలక సంఘ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. జూన్ 5 పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులను ప్రదానం చేస్తామన్నారు. స్వచ్ఛత యాత్ర పేరిట నిజామాబాద్ నగరంలో ఈనెల 29న ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నిధుల మంజూరు పత్రాల అందజేత



గంగపుత్ర సంఘం ప్రతినిధులకు నిధుల ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: మెంట్రాజ్‌పల్లి గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.4 లక్షల నిధుల ప్రొసిడింగ్ కాపీని శనివారం ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ సంఘం ప్రతినిధులకు అందజేశారు. అలాగే మెంట్రాజ్‌పల్లి గంగపుత్ర సంఘం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.5లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం గంగపుత్ర సంఘ ప్రతినిధులకు అందజేశారు.

మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ధర్పల్లి (ఇందల్వాయి): ఇందల్వాయి మండలంలోని లోలం గ్రామంలో శనివారం మార్కండేయ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వివాహవేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే..

సిరికొండ: మండల కేంద్రంలో శనివారం ముషీర్‌నగర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లస్కర్ కూతురు వివాహ వేడుకలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ ఎంపీటీసీ ఉప్పునూటి జయ గిరిధర్‌గౌడ్ దంపతుల కూతురు వివాహానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్‌లు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సమాచారం..

దరఖాస్తుల గడువు పొడిగింపు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2023–24 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి ప్రవేశపరీక్ష టీజీసెట్–2023కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను మార్చి 20 వరకు గడువు పొడిగించినట్లు కంజర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2022–23 సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలి



సుభాష్‌నగర్/నిజామాబాద్ సిటీ: విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవం శనివారం జనార్ధన్ గార్డెన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ధన్‌పాల్ పాల్గొని, మాట్లాడారు. శిశు మందిర్ అంటే తనకు చాలా అభిమానమని, ఈ పాఠశాలలో చదివే ప్రతిఒక్కరూ జాతీయభావాలు కలిగి ఉంటారని తెలిపారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం ధన్‌పాల్‌ను శిశుమందిర్ సభ్యులు సన్మానించారు. వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

'నేరాల'పై సమీక్ష



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కోర్టులో శనివారం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మినర్సయ్య ఉమ్మడి జిల్లాలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నేరాలు, చట్టాలపై సమీక్ష నిర్వహించారు. మహిళలపై జరిగే నేరాల గురించి, కీలకమైన సాక్ష్యాధారాల సేకరణ గురించి వివరంగా తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవిరాజ్, కవితరెడ్డి, వసంత్, సమ్మయ్య, వీరయ్య, రహీయొద్దీన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలోగల రామాలయంలో శనివారం హనుమాన్ మాలధారులు ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక మండపాలను రూపొందించి వీరాంజనేయ మహా పూజను నిర్వహించారు. అలాగే అభిషేకాలు, హోమం నిర్వహించారు. అనంతరం స్వాములతో పాటు గ్రామస్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు పవన్ శర్మ, భార్గవ్, రామకృష్ణ, సాయి, మహేంద్ర సిద్ధాంతి, రాములు మహారాజ్‌ల బృందం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన, సీతారాముల కల్యాణం నిర్వహించారు. కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రిత్విక్, ఎంపీటీసీ గంగారెడ్డి పాల్గొన్నారు.



'ఎన్నికల అధికారుల నియామకం'

ఖలీల్ వాడి: నిజామాబాద్ జిల్లా న్యాయవాదుల సహకార పరపతి సంఘం ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు జక్కుల వెంకటేశ్వర్, ఆర్.ఎస్.ఎల్. గౌడ్ లను నియమిస్తూ సంఘం అధ్యక్షుడు వసంత్ రావు, కార్యదర్శి రవిబాబు తెలిపారు. ఈమేరకు శనివారం వారికి నియామక పత్రాలు అందజేశారు. వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... సొసైటీ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసి ఏప్రిల్ 30లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,050	వెండి (కిలో)	70,500
22 క్యారెట్స్	54,436	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	24	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
చిక్కుడుకాయ	70	90	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	30
వంకాయ	10	20	గోబిపువ్వు	25	50
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సిడ్	220
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1- షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)-10.45
బలగం -1.20 7.45
కబ్జా-4.30,10.30
స్క్రీన్-2- కబ్జా-10.30 ,7.20
పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి- 1.30 ,10.40
సార్-4.40
స్క్రీన్-3- పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి-10.35,7.40
షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)-1.25,10.30
బలగం -430
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- కబ్జా -1.10,4.10,7.10,10.10
స్క్రీన్-2 - పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి-2.10,7.50 -బలగం-5.00,10.40
స్క్రీన్-3- షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)-10.50,1.45,7.35,10.30
స్క్రీన్-4- తు జాతిమే మక్కర్-(హిందీ) -12.10,6.10,9.40 - గనా -3.40
దేవి పాలనా అబ్బాయి పాలనా అమ్మాయి
నటరాజ్ షాజమ్
లలితామహల్ కబ్జా
విజయ్ బలగం

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి చేయూత



మోపాల్(నిజామాబాద్‌రూరల్)/ఖలీల్‌వాడి: మోపాల్ మండలంలోని తాడెం గ్రామానికి చెందిన జలంధర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో అతడి స్నేహితులు, విశ్వభారతి విద్యాలయం 2005–06 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు శనివారం బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. సతీశ్, నరేశ్, సతీశ్‌గౌడ్, రాజేశ్వరి, రాజ్‌కుమార్, రమేశ్, ప్రసాద్, నవీన్, శివ, రాంమోహన్, యోగి, రంజిత్, రూప, హేమ కృష్ణ, అలేఖ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గాదారి నర్సారెడ్డి శనివారం ప్రారంభించారు. యకులు సురేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుభాష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నగరంలోని పేదలకు శనివారం లీవ్ అండ్ లెట్ లైవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడకంటి రాము తన పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే పేద విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. కార్పొరేటర్ ఇందిరా వినోద్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

మా కుటుంబాన్ని ఆదుకోండి

నిజామాబాద్‌నాగారం: సర్వం కోల్పోయి చీకటి బతుకుల మధ్య ఉన్న మా కుటుంబానికి ప్రభుత్వ పరంగా సాయం అందించి, ఆదుకోవాలని నగరానికి చెందిన సఫియా బేగం కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తన భర్త ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడని, రెండు నెలల క్రితం బర్ధిపూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కొడుకు షేక్ సోఫియాన్ అనుమానాస్పదంగా మృతి చెందాడన్నారు. దీంతో ప్రభుత్వం తమను ఆదుకోవాలని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

జక్రాన్‌పల్లి: మండలంలోని జక్రాన్‌పల్లి, సికింద్రాపూర్ గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ వీజీగౌడ్ పంపిణీ చేశారు. నాయకులు కుంచాల రాజు, మైదం రాజన్న, తలారి గంగాధర్, అప్పాల రాజన్న, కాట్‌పల్లి నర్సారెడ్డి తదితరులున్నారు.